మనం
కడప | అన్నమయ్య

# ఒంటిమిట్ట గంగమ్మను సేవలో అతికారి క్రిష్ణ

మార్చి 12, ఒంటిమిట్ట:(మనం న్యూస్) ఒంటిమిట్టలో వెలసిన నడివీధి గంగమ్మ జాతర మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయకృష్ణ ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ గంగమ్మ తల్లిని దర్శించు కున్నారు. అతికారి క్రిష్ణ మాట్లాడుతూ.. గ్రామ దేవత గంగమ్మ తల్లి చరిత్ర ఎంతో గొప్పదని, భక్తుల కొంగుబంగారంగా తల్లి పూజలందు కుంటోందని కొనియాడారు. అలాగే, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సింగిల్ విండో అధ్యక్షుడు జయకృష్ణను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దేరంగుల శ్రీలేఖ భర్త జనసేన పార్టీ యువ నాయకుడు



దేరంగుల శ్రీకాంత్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, నిత్యా నంద రెడ్డి, కిరణ్ స్వామి, సిద్దవటం జనసేన పార్టీ మండల కన్వీనర్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబీ, గంగయ్య, విజయ్, ఓబులయ్య పాల్గొన్నారు





# ఒంటిమిట్ట నడివీధి గంగమ్మను దర్శించుకున్న చమర్తి జగన్ మోహన్ రాజు

ఒంటిమిట్ట మార్చి 12 (మనం న్యూస్)
నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని నడివీధి గంగమ్మను ప్రార్థించినట్లు నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు ఒంటిమిట్ట నందు పర్యటిస్తూ ఒంటిమిట్ట ఒంటిమిట్ట నడివీధి గంగమ్మ జాతర కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ రి అంగదాల వెంకటసుబ్బయ్య,గ్రామ అధ్యక్షులు పత్తి సుబ్బరాయుడు,టిడిపి సీనియర్ నాయకులు ఎస్వి రమణ గార్ల ఆహ్వానం మేరకు.మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ గార్లతో కలిసి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చమర్తి జగన్ మోహన్ రాజు . నిర్వహించారు. అంతకుముందు చమర్తి జగన్ మోహన్‌రాజుకు



గ్రామస్తులు,నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చిరు వ్యాపారస్తులకు అండగా ఉంటాం

- నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

-వైకాపా పాలన మాదిరి కూటమి ప్రభుత్వంలో దోపిడీ ఉండదు - చమర్తి జగన్ మోహన్ రాజు

-రేపటి నుంచి అక్రమ వసూళ్లకు చరమగీతం పాడుదాం - చమర్తి

-నియమ నిబంధనల మేరకే ఇకపై గేటు వసూళ్లు - అక్రమ వసూలు చేసే వాళ్లపై కఠిన చర్యలు తప్పవు.





రాజంపేట మనం న్యూస్ మార్చి 12: చిరు వ్యాపారస్తులకు అండగా ఉంటామని,వైకాపా హయాంలో మాదిరిగా దోపిడీకి తావు లేకుండా ప్రతి వ్యాపారి స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు చిరు వ్యాపారస్తులు చమర్తి జగన్మోహన్ రాజు గారిని కలిసి వ్యాపారస్తుల దగ్గర అధికంగా గేటు వసూలు చేస్తున్నారని, చమర్తి దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులకు భరోసా కల్పించేలా గేట్ వసూలు చర్యలు చేపడతానని,రహదారిలో వ్యాపారాలు చేసుకునే వారు చిరునవ్వుతో వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా కల్పించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం పేదల ప్రభుత్వం సుపరిపాలన ఇచ్చే ప్రభుత్వమని, నియమ నిబంధనలు మేరకే ఇకపై గేటు వసూలు అక్రమ వసూలు చేసే వారిపై కఠిన చర్యలు



తప్పవని ఎవరైనా అధికంగా అక్రమ వసూలకు పాల్పడితే,వ్యాపారస్తులను ఇబ్బంది పెడితే ఎంతటి వారైనా క్షమించే ప్రసక్తే లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు చిరు వ్యాపారస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎలుగుబంటి దాడిలో గాయపడిన బాధితునికి అటవీ శాఖ చెక్కు అందజేత

ముక్కా రూపానంద రెడ్డి చేతులు మీదుగా అందజేత - 2 లక్షల 90వేల ఆర్థిక సహాయాన్ని అందించిన కూటమి ప్రభుత్వం





ఓబులవారిపల్లి/రైల్వే కోడూరు, మార్చి 12, మనంన్యూస్
ఓబులువారిపల్లి మండలం బలిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు నాగేళ్ల అమరనాథ్ రెడ్డి తన పొలంలో పని చేస్తున్న సమయంలో ఎలుగుబంటి దాడికి గురై తీవ్రంగా గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ తరఫున ఇటీవల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే కూటమి ప్రభుత్వం తరఫున కూడా బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున విడుదల చేసిన రూ.2 లక్షల 90 వేల రూపాయల ఆర్థిక సహాయ చెక్కును అధికారులతో కలిసి ముక్కా రూపానంద రెడ్డి అందించారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి విషయం తీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి వెంటనే ఆర్థిక సహాయం అందివ్వడం జరిగిందని, బాధిత కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందేలా తాము అండగా ఉంటామని ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు,కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులకు అందుబాటులో యూరియా





రాజంపేట మనం న్యూస్ మార్చి 12
కొల్లవారిపల్లి మరియు మిట్టమీదపల్లి రైతు సేవా కేంద్రాలలో రైతులకు రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆదేశాల మేరకు (266.50 ?) యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో/రాజు డైరెక్టర్ సింగన పరుశురాం, కార్యాలయ సిబ్బందిమల్లేష్ నాయక్ , కో -క్లస్టర్ కామినేని, ఉప సర్పంచ్ పత్తిపాటి రవి మరియు మేకా నరసింహులు, చుండు సుధీర్, పత్తిపాటి చంగయ్య, లక్ష్మీ నారాయణ, సురేష్, సుబ్బారాయుడు, వెంకటయ్య, వెంకటసుబయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులకు ఎరువులు, డ్రిప్ పరికరాలను పంపిణీచేయడం, అన్నదాత సుఖీభవ ఇలాగ రైతుకు పెద్దపీట వేయటం పట్ల రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## ఏవో సుబ్రహ్మణ్యం



పెనగలూరు(మార్చి 12),మనం న్యూస్:పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కొండూరు ఉన్నత పాఠశాల ప్రత్యేక అధికారి, మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం పదవ తరగతి విద్యార్థులతో వారు మాట్లాడుతూ 16వ తేదీ నుంచి జరిగే పరీక్షలలో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు పలు రకాల సూచనలు సలహాలు ఇచ్చారు.




## హెచ్ పివి(హ్యూమన్ ప్యాపిలోమా వైరస్)వ్యాక్సిన్ ప్రారంభం

ఒంటిమిట్ట మార్చి 12(మనం న్యూస్) : ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సి.భావన,డాక్టర్ పి.అరుణ జ్యోతి ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత హెచ్ పివి(హ్యూమన్ ప్యాపిలోమా వైరస్)వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు వ్యాక్సిన్ వెయ్యడం జరిగింది.ముఖ్య అతిథిగా జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి హాజరై వ్యాక్సిన్ వేయించుకున్న పిల్లలకు పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. వ్యాక్సిన్ వేసుకున్న వారిని 30 నిమిషాలు పాటు డాక్టర్ల ఆధ్వర్యంలో పరిశీలించిన తరువాత ఎటువంటి దుష్ప్రభావాలు లేవని నిర్ధారించుకొని,వ్యాక్సిన్ ధృవీకరణ పత్రం ఇచ్చి పంపించడం జరిగింది.ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వలన గర్భాశయముఖద్వార క్యాన్సర్ రాకుండా రక్షణ కల్పిస్తుందని డాక్టర్ భావన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ, సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి, స్త్రీ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## టిడిపి సీనియర్ నాయకులు లంకా మల్లేశ్వరరెడ్డి మృతి చాలా బాధాకరం :కొమరా



ఒంటిమిట్ట మార్చి 12(మనం న్యూస్) ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు లంకా మల్లేశ్వర్ రెడ్డి గురువారం తెల్లవారుజామున మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకటనరసయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ మల్లేశ్వర రెడ్డి టిడిపి లో చేరక ముందు నుంచి నాన్ కాంగ్రెస్ రాజకీయాల్లో స్వర్గీయ బందారు రత్న సభాపతి కి అత్యంత ప్రియ శిష్యులైన లంకా మల్లేశ్వర్ రెడ్డి ఒంటిమిట్ట మండల రాజకీయాలలో తనకంటూ ప్రత్యేకమైన ముద్రను వేసుకున్నారన్నా చివరి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన మ ల్లేశ్వర్ రెడ్డి మృతి చెందడం తెలుగుదేశం పార్టీ అభిమానులకు కార్యకర్తలకు ఒక బాధాకరమైన విషయం. ఆయన మృతి పట్ల విచారాన్ని సానుభూతిని తెలియజేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుంది. శ్రీమల్లేశ్వర్ రెడ్డి గారి ఆత్మ ఆ పరమేశ్వరుని లో ఐక్యం కావాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

## బాలికల సంపూర్ణ ఆరోగ్యం కొరకు హెచ్ పి.వి. టీకా తప్పనిసరి



ముద్దనూరు, మార్చి,12,(మనం న్యూస్): బాలికల సంపూర్ణ ఆరోగ్యం కొరకు 14 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ప్రతి ఒక్క బాలిక తప్పకుండా హెచ్ పి వి టీకా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని వైద్య అధికారి కరిష్మా, మండల ఎంపీపీ అధ్యక్షురాలు పుష్పలత గురువారం పిలుపునిచ్చారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించి మహిళల్లో గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ ను నివారించడానికి ఈ టీకా ఎంత గానో ఉపయోగపడుతుందని వివరించారు. హెచ్ పి వి టీకా అనంతరం ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ వేణి, హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, వైస్ యమ్ పి పి.రేణుక, ఇంద్రాణి, సూపర్వైజర్ రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ జాన్సన్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



ముద్దనూరు, మార్చి,12,(మనం న్యూస్): పట్టణ పరిధిలోని నూర్ మషీద్ ఆవరణలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు భూపేష్ సుబ్బి రామిరెడ్డి తండ్రి మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి విందు కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులకు ఆ అల్లా దీవెనలు ఎప్పుడూ కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ఒంటిమిట్ట నడివీది గంగమ్మ జాతర



ఒంటిమిట్ట మార్చి 12(మనం న్యూస్) :మండల కేంద్రమైన ఒంటిమిట్ట నడివీధి గంగమ్మ అమ్మవారి జాతర గురువారం ఘనంగా జరిగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక అమ్మవారి గుడి ప్రత్యేకంగా అలంకరించారు.వేకువజామున అమ్మవారి ప్రతిమను మంగళవాయిద్యాలు, మేళ తాళాల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చి నడివీధిలో కొలువుదీర్చారు. అమ్మవారిని నిమ్మకాయలతో మాల, మాపుష్పమాలికలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించి పూజలు చేశారు.

# జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడమే మన ప్రధాన లక్ష్యం

ప్రొద్దుటూరు మార్చి 12 మనం న్యూస్: 2029 లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడమే మన ప్రధాన లక్ష్యమని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను అభిమానులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ముందుగా సమావేశ ఆవరణలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి వైసిపి శ్రేణులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2011లో వైయస్ జగన్మోహన్ పార్టీస్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేటితో 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుడుతోందని ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎదుర్కొన్న ఇబ్బందులను ఒడిదుడుకులను పార్టీ విజయాలను అపజయాలను పార్టీ శ్రేణులకు ఆయన వివరించారు. ప్రధానంగా పార్టీ స్థాపించిన మొదటిసారి 2014 ఎన్నికలలో చంద్రబాబు మోసపూరిత వాగ్దానాల వల్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయింది అన్నారు. కానీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మొక్కవోని




ధైర్యంతో పార్టీ శ్రేణులను చైతన్య పరుస్తూ ముందుకు సాగారన్నారు తిరిగి 2019లో రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందన్నారు అధికారం చేపట్టిన నాటినుండి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రకటించి తేదీలవారీగా అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రధానంగా అమ్మ ఒడి రైతు భరోసా వైయస్సార్ ఆసరా వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఇలాంటి పథకాలను దిగ్విజయంగా అమలుచేసి ప్రజా అభిమానం పొందారన్నారు. 2024 ఎన్నికలలో తిరిగి చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలను నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేయడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అపజయం పొందామన్నారు. 2024లో ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు తుంగలో తొక్కి మోసం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత అభివృద్ధి దిశగా గ్రామ కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 11 వేలమంది గ్రామ కమిటీ సభ్యులుగా నియమించి రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ గ్రామ కమిటీ సభ్యులను సంరక్షించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన భరోసా కల్పించారు. అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గం లో ఆగిపోయిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయడమే మరో లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. దీనికి 2029లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటేనే ఇవన్నీ సాధ్యమవుతాయని ఆయన వివరించారు. ప్రతి వైఎస్ఆర్సిపి నాయకుడు కార్యకర్తలు అభిమానులు పార్టీ కార్యక్రమాలకు తప్పకుండా హాజరై పార్టీ అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జమ్మలమడుగు నియోజకవర్గ పరిశీలకులు పోరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు మహిళా నేతలు బిసి మండల ఉపాధ్యక్షులు నల్లజేసి జంగమయ్య ఎస్టీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వనం చిన్న గంగాధర్ పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్సీ.పి.ఆర్

### వైసిపి నాయకులు, కార్యకర్తల మధ్య నూతన పార్టీ కార్యాలయం ప్రారంభం

ముద్దనూరు, మార్చి, 12(మనం న్యూస్): మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నూతన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, మండల నాయకులు కార్యకర్తల మధ్య అంగరంగ వైభవంగా నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి న అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 15 సంవత్సరాలు పురస్కరించుకొని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ. పి.ఆర్. మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కొరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి పేద మధ్యతరగతి ప్రజలకు ఎప్పుడు అండదండగా నిలబడి సంక్షేమ పథకాలను ప్రజల దగ్గరికి తీసుకువెళ్లిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. రాబోయే సంస్థ గత ఎన్నికలలో ప్రతి




కార్యకర్త, నాయకులు చిన్న పెద్ద తేడా లేకుండా సమిష్టిగా కృషిచేసి ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ ఘన విజయాలు సాధించాలని సూచించారు. గిరిధర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు పుష్పలత ఉప మండల అధ్య క్షురాలు జెడి ఇంద్రాణి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి డాక్టర్ నవజ్యోత్ రెడ్డి, మణికంఠ రెడ్డి, నాగమల్లమ్మ, కోడిగాడ్లపల్లె వెంకటరెడ్డి, ఆకుల రవికుమార్, వైసిపి ఎంపీటీసీలు, వైసిపి కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## 14ఏళ్ళ బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ తప్పనిసరి




చిట్వేలి మార్చి 12 మనం న్యూస్ ప్రతినిధి: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన వైద్యధికారులు డాక్టర్ శివప్రసాద్ గౌడ్, డాక్టర్ షేక్ సల్మా ఆధ్వర్యంలో గురువారం హెచ్.పి.వి వాక్సిన్ గురించి 14 సంవత్సరాల మహిళ విద్యార్థులు, వారి తల్లి తండ్రులను పిలిపించి హెచ్.పి.వి టీకా గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు డాక్టర్లు తెలియజేస్తూ హెచ్.పివి వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా విద్యార్థులకు సర్వేకల్ కాన్సర్ వ్యాధి నుండీ కాపాడవచ్చని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ వాక్సినేషన్ చిట్వేలి వైద్య కార్యాలయంలో గురువారం 140 డోస్ ల వాక్సిన్ వచ్చిందని పేర్కొన్నారు. హెచ్.పి.వి వ్యాక్సిన్లు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయని డాక్టర్ శివప్రసాద్ గౌడ్ తెలిపారు. చిట్వేలీ ప్రభుత్వ ప్రాథమిక వైద్య కార్యాలయం పరధిలో 14.సంవత్సరాల మహిళ బాలికలు తమ సచివాలయ పరధిలోని ఏ.ఎన్.ఎం దగ్గర తమ పేరు రిజిస్టర్ చేపించుకొని చిట్వేలీ ప్రాథమిక వైద్య కేంద్రనీకీ విచ్చేసి డాక్టర్ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు. అదేవిదంగా వరల్డ్ గ్లాకోమా వీక్ పురాష్కరించుకొని నేత్ర వైద్యధికారి ఓబులేసు కంటికి సంభందించిన సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్ గౌడ్, డాక్టర్ షేక్ సల్మా, ఎం.పి హెచ్.ఈ.ఓ ధనలక్ష్మి, పి.హెచ్.ఎన్ విజకుమారి, హెల్త్ సూపర్వైజర్స్ రవిశంకర్, ఇస్మాయిల్ బాషా, ఎం.ఎల్.హెచ్పిలు, ఆశలు, మహిళ విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం

ప్రొద్దుటూరు మార్చి 12 మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక వివేకానంద నగర్ కాలనీలోని డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి గురువారం ప్రొద్దుటూరు మండల బీసీ సెల్ వైసిపి ఉపాధ్యక్షులు నల్లదేసి జంగమయ్య యాదవ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేటికి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరం లోకి అడుగుపెట్టి ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు వివేకానంద నగర్ కాలనీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ప్రధానంగా 2029లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రొద్దుటూరు నియోజకవర్గ శాసన సభ్యునిగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని ఎన్నుకోవడమే లక్ష్యంగా మనమంతా కృషి చేయాలని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు తేదీలవారీగా అమలు చేశారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రజలకు హామీలను అమలు చేయలేక ప్రజలను



మోసం చేస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యత మనపై ఉందన్నారు ఈ దిశగా కలిసికట్టుగా అందరం పనిచేస్తూ 2029లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే మన లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యులు వనం చిన్న గంగాధర్ స్థానిక వైసిపి నాయకులు సి ప్రభాకర్ యాదవ్ సి సర్వేశుడు యాదవ్ చెల్లా శ్రీనివాసుల రెడ్డి సి కుమారి యాదవ్ ఎం శివారెడ్డి ఈ సుధాకర్ కే స్వాతి కె పీరయ్య సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ ఏర్పాటు

పెనగలూరు(మార్చి 12),మనంన్యూస్: పెనగలూరు మండలం ఏపీ మోడల్ స్కూలోని విద్యార్థులకు వ్యవసాయంలో భూమి యొక్క ప్రాముఖ్యత, అందులో ఉండే పోషకాల ప్రాముఖ్యత వాటిని తెలుసుకొనుటకు భూసార పరీక్షలు ఎలా చేయాలి అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు.






## వైసీపీ16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పుల్లంపేట మార్చి 12 (మనంన్యూస్) పుల్లంపేట మండలం వైయస్సార్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు లో భాగంగా గురువారం బైపాస్ నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అభిమానులు కార్యకర్తలు జోహార్ వైయస్సార్ అంటూ వైయస్సార్ నినాదాలు నిర్వహించారు ఈ సందర్భంగా కన్వీనర్ సయ్యద్ ముస్తాక్ మాట్లాడు తూ ప్రజల సంక్షేమం కొరకు పాటుపడే పార్టీ ఏదైనా ఉంది అంటే అదే వైయస్సార్ పార్టీ అన్నారు ఎస్సీ,ఎస్టీ ,బీసీ ,మైనారిటీ ప్రతి ఒక్కరి మనందరి మనబాధ్యత 2009లో మన జగన్మోహన్ రెడ్డిని గెలిపించి చూపిద్దామన్నారు రాష్ట్ర ప్రజల కొరకు అనేకమైన సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత ఆయనదేన నీ కొనియాడారు వైయస్సార్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవానికి పార్టీ సీనియర్ నాయకులు రామనాథం ,రాజగోపాల్ ,సురేంద్రబాబు, అంబటి బాబు రెడ్డి ,డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కల్లెం సుధీర్ రెడ్డి ,ఎం వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి ,ఎంపీటీసీ సుబ్బారెడ్డి కేశవరెడ్డి ,ఎం శ్రీనివాసులు, రామ సుబ్బారెడ్డి సయ్యద్ అల్లా బకాష్ ,ఎన్ మనీ సుధాకర్ ,రామచంద్రారెడ్డి, చంగయ్య, సయ్యద్ ,సుబ్బరామయ్య, రమణయ్య ,ఫర్హాన్, మున్నా ,రెహమాన్ ,ఇర్ఫాన్ ,సుధాకర్, పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాల జ్ఞాపకాలు జీవితాంతం గుర్తు ఉంటాయి:తహసీల్దార్




పెనగలూరు(మార్చి 12),మనం న్యూస్ :పాఠశాల జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుండి పోతాయని తహసీల్దార్ అమరేశ్వరి, ఓబిలి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సురేష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ తెలిపారు. గురువారం నల్లపురెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్బిఐ వారు అందించిన పరీక్ష సామాగ్రి ని తహసీల్దార్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత ఉత్సాహభరితమైన, ఉద్వేగభరితమైన వాతావరణంలో జరిగింది. పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.